



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com

T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 27 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం 20 -02-2025 పేజీలు : 8 వెల : 4-00




## వందశాతం మళ్లీ మనదే అధికారం

వివరాలు 2లో

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి



హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు.

ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.



## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

- అధికారులను బట్టలూడదీస్తామని అనడం దుర్మార్గం
- ఎపి ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు విమర్శ

2లో



2లో

## ఏప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం
- ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

### అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య



సూర్యాపేట,**సూర్యటుడే న్యూస్** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన

మిగతా 2లో

## ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నా...

### హెూటల్ మూసివేయడంపై కెటిఆర్



హైదరాబాద్,**సూర్యటుడే న్యూస్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడతుందని, మొన్న కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా స్వీట్లు పంచినందుకు టీచర్‌ను సస్పెండ్ చేశారని, ఇప్పుడు నా ఫొటో పెట్టుకున్నందుకు టీ హెూటల్‌నే మూసివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతీది గుర్తుపెట్టుకుంటున్నానని..

## ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

- అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్
- గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక



గుంటూరు,**సూర్యటుడే న్యూస్**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా

మిగతా 2లో




## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

### నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు

మిగతా 2లో

న్యూఢిల్లీ,**సూర్యటుడే న్యూస్**

ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 20 ఫిబ్రవరి 2025

# ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

(మొదటి పేజి (తరువాయి)

వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్



ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

హైదరాబాద్,ఫిబ్రవరి19 బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్‌ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ.



రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి.ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు


గుంటూరు,ఫిబ్రవరి19: మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ పగటికలలు కంటున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. పోలీసు అధికారులు, ఉద్యోగులపై ఆయన అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించి జగన్ బట్టలూడదీశారని వ్యాఖ్యానించారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా ఆయన మారలేదన్నారు. వినుకొండలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ మంగళవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో క్రీడలకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజి (తరువాయి)

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. పద్మావతి యూనివర్సిటీ వేదికగా ఉత్తమ క్రీడాకారిణులను తయారు చేసేందుకు కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులతో మంత్రి లోకేష్ కొద్దిసేపు షటిల్ ఆడి ఉత్సాహపర్చారు. అధునాతన సౌకర్యాలతో ఏర్పాటుచేసిన ఏరోబిక్స్, టైక్వాండో, యోగా మెడిటేషన్ సెంటర్లను కూడా లోకేష్ ప్రారంభించారు. యూనివర్సిటీ విద్యార్థినులు, క్రీడాకారిణులు ఇక్కడ ఏర్పాటుచేసిన క్రీడా వసతులను వినయోగించుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమా మాట్లాడుతూ క్రీడాకారిణులకు యూనివర్సిటీలో మంచి శిక్షణ వేదిక లభించడం తమ విద్యార్థినులకు గొప్ప అవకాశమన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. క్రీడాభివృద్ధికి మంత్రి లోకేష్ చూపుతున్న చొరవ, కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ రజని, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు



మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజి (తరువాయి)

. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ



బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నా...

(మొదటి పేజి (తరువాయి)

ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదే మాట మీద ఉంటానని మీకు మాట ఇస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు టీ షాపు యజమాని బత్తుల శ్రీనివాస్ ఆవేదనతో మాట్లాడుతున్న ఒక వీడియోను షేర్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ బతుకమ్మ ఘాట్ వద్ద గత నాలుగేళ్లుగా 'కేటీఆర్ టీ స్టాల్' నడిపిస్తున్నాడు. హెూటల్ బోర్డుపై కూడా కేటీఆర్ ఫొటో పెట్టుకున్నారు. ఇది గమనించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ హెూటల్‌ను మూసేయించారు. అసలు ఆ టీ స్టాల్‌కు ట్రేడ్ లైసెన్స్ ఉందా? లేకుంటే హెూటల్‌ను సీజ్ చేయండి అంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హుకుంతో వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది టీ స్టాల్‌ను బలవంతంగా మూసివేయించారు.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

అమరావతి,ఫిబ్రవరి19 కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .. హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదన సవాలు చేస్తూ దాఖలైన పిల్ పై హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. లా సెక్రటరీ హైకోర్టుకి పంపిన లేఖ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ న్యాయవాది యోగేష్ అన్నారు. అయితే, బెంచ్ ఏర్పాటుపై తమదే తుది నిర్ణయమని న్యాయస్థానం పేర్కొంది.. ఆ లేఖ తమపై ప్రభావం చూపదన్న న్యాయస్థానం.. స్వతంత్రంగా మేం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.. వేర్వేరు రాష్ట్రాల నుంచి బెంచ్ ల ఏర్పాటు మీద వివరాలు తెప్పించుకున్నట్టు వ్యాఖ్యానించింది.. ఏపీలో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందా లేదా అనే ఇతర అంశాల డేటాను తెప్పించుకుంటున్నామని న్యాయస్థానం చెప్పింది.. అసలు బెంచ్ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు కదా..? అప్పుడే ఎందుకు పిల్ దాఖలు చేశారని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నిం చారు.. అసలు లేఖ ఇవ్వటమే న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టని.. అది నిబంధ నలకు విరుద్ధమని పిటిషనర్ చెప్పారు. లేఖ సారాంశం బెంచ్ అవసరం ఇప్పటికే ఉందని, బెంచ్ ఏర్పాటుకి తీసుకున్నట్టు,. ఇదంతా న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టే అని పిటిషనర్ పేర్కొన్నారు..

## ఏప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సబ

హైదరాబాద్,ఫిబ్రవరి19 భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు.

# నల్లవెల్లిలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**-చత్రపతి శివాజీ ప్రపంచానికి ఆదర్శం**

**-మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్**





యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 19): మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతరం.. మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ గులాం అక్బర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొరిగే హరికిషన్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మరాటి సామాజిక వర్గానికి, భోంస్లే కుటుంబానికి చెందినవాడు. మొగులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని అని కొనియాడారు. వారు చేసిన పోరాటాలను ధర్మ యుద్ధాలను స్మరించుకున్నారు. ప్రపంచానికి చత్రపతి శివాజీ ఆదర్శంగా నిలిచారు. ఆయన జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి రమేష్, దేవ్ సింగ్, సభావతి కిషన్, వంశీ, రత్నాల జంగయ్య, ఏ శ్రీశైలం, ఆంబోతు రాజు, స్టార్ యూత్ అధ్యక్షులు జిల్లా చంద్రశేఖర్, సొప్పరి శివ, వనం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ వన్నావాడ రవీందర్ రెడ్డి**



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 19 హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలో కుర్మిద్ద గ్రామంలో బీజేవైఎం ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి చత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... చత్రపతి శివాజీ మహారాజ్ ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధుడు. ఆయన ధైర్యశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురిగె బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం



సిసి రోడ్ పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 19): గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోని సాధ్యమవుతుంద ని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.బుధవారం కేశంపేట్ మండల పరిధిలోని నిడుదవెల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో జరగని అభివృద్ధి ఈ ప్రభుత్వంలో జరిగిందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అమీర్, గ్రామమహిళా సంఘం అధ్యక్షురాలు అరుణమ్మ , మాజీ అధ్యక్షుడు బడక మల్లయ్య, దిద్దుల ముత్యాల ,దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ కాజా పాషా ,సిల్వర్ చంద్రయ్య, రొయ్యల జంగేశ్, బైండ్ల నరసింహ, బోడ మల్లేష్ ,నసీర్,యాదయ్య, దిద్దుల ప్రవీణ్, కసాబ్ గోపాల్ ,బోడ కృష్ణయ్య ,వెంకటయ్య, బాలకృష్ణ ,అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 19

మంచాల మండల్ పరిధిలోని ఆరుట్ల గ్రామంలో హిందూ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం లో పాల్గొని శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాష్ట్ర లోని జున్నర్ పట్నంకి సమీపంలో శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడని, బాల్యం నుండి యుద్ధ విద్యాలు నేర్చుకొని పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి ఛత్రపతి బిరుదు పొందాడు అనిఅన్నారు.యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు కావున యువత శివాజిని ఆదర్శంగా తీసుకుని విజయతీరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ లాలగారి శ్రీకాంత్, బత్తుల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దసరామోని అశోక్, నరేందర్ రెడ్డి, మహేష్ చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు హైస్కూల్లో మన బడి - మన చేయూత కార్యక్రమం



చండూర్ ఫిబ్రవరి 19 (సూర్య టుడే):

మనబడి – మన చేయూత కార్యక్రమంలో భాగంగా చండూరు హై స్కూల్ లో బుధవారం మట్టి పనులు జరిగాయి. చండూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మహమ్మద్ అహ్మద్ తన ప్రొక్లైనర్,ట్రాక్టర్ లను ఉపయోగించి మైదానంలో మట్టి పోసి చదును చేయించారు. సుమారు 20 వేల రూపాయల ఖర్చుతో వానలు వచ్చినప్పుడు ఏర్పడ్డ గుంతలను, క్రీడా స్థలాన్ని బాగు చేశారు. పాఠశాలను భౌతికంగా అభివృద్ధి చేయడం కోసం దాతలు ముందుకు రావాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సహకరించిన మహమ్మద్ అహ్మద్, ఉపాధ్యాయులు మజీద్, యాదగిరి, కరుణాకర్ రెడ్డి లను ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం అభినందించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వజయంతి





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 19): పట్టణంలో శివాజి చౌక్ లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య యాదవ్, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, యువ నాయకులు డాకన్నగారి మనీష్ యువసత్తా లక్ష్మణ్, బస్వం, నడికుడ యాదగిరి యాదవ్ ,అరెకటిక సంఘం అధ్యక్షులు శంకర్, ప్రకాష్, రమేష్, శ్యామ్, ప్రసాద్, గంగారం, కృష్ణ కాంత్, కిషన్, ప్రకాష్, ప్రదీప్, శ్రీనివాస్, పిన్నమౌని శ్రీను, సిద్దు, జగదీష్. పాల్గొన్నారు .అనంతరం రక్తదాన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## స్వధర్మ పరిరక్షణకు శివాజీ స్ఫూర్తితో పని చేయాలి

**-శివాజీ ఉత్సవ సమితి నాంపల్లి**



నాంపల్లి సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 19

స్వధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పని చేయాలని శివాజీ ఉత్సవ సంత సభ్యులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు. శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను నాంపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిరు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. ఆచార వ్యవహారాలను కాపాడుకుంటే ప్రకృతిని కాపాడటమే అని పేర్కొన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లను గౌరవించడమే కాకుండానే ఆచరించాలని పేర్కొన్నారు. ధర్మాన్ని రక్షించాలి అంటే ముందుగా దాన్ని ఆచరించాలని స్పష్టం చేశారు. అందుకు హైందవి స్వరాజ్య స్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ధర్మం ఉన్న చోట విజయం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు బిరుదోజు భరత్ కుమార్ మోర సాయి కస్తూరి మహేష్ పానగంటి శంకర్ గౌడ్ కామిశెట్టి శివ , పాల హరీష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ రమేష్ కామిశెట్టి యాదయ్య (చత్రపతి) బిజెపి సీనియర్ నాయకులు చిరుమామిళ్ల గిరిబాబు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మట్టిపల్లి శ్రీశైలం బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీకాంత్ పొలగోని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి.. ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్**

**-పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి**

**-కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ**



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 19): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలో నల్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్టడీ మెటీరియల్స్ మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొరిగె హరికిషన్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కానమొని జంగయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, నల్లవెల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నేతలు విద్యార్థులను ఆశీర్వదించారు. భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ దేవ్ సింగ్, గుండమల్ల వంశీ, రత్నాల జంగయ్య, సభావత్ కిషన్, ఎమ్మె శ్రీశైలం, ఆంబోతు రాజు, స్టార్ యూత్ అధ్యక్షులు జిల్లా చంద్రశేఖర్,సొప్పరి శివ, వనం శివ తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ రుచులు నూతన హెూటల్ ప్రారంభం

**ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.**



ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 19

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఆర్ ఆర్ బొంగులూరు గేట్ వద్ద నిర్వాకులు సందీప్ రెడ్డి, శశిధర్ రెడ్డి, అఖిల్ రెడ్డి ఏర్పాటు చేసిన “రాచకొండ రుచులు” నూతన హెూటల్ ను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్లమాజీ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజు గౌడ్, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, ప్రదీప్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర

## పాలాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 19): కేశంపేట్ మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మేళతాళాల మధ్య ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర నిర్వహించారు .హైందవ జాతి రక్షణకై కత్తిపట్టిన శంకరుడు,పరాయిపాలకులకు యమకింకరుడు,దేశ రక్షణే ధ్యేయంగా,ధర్మ రక్షణే లక్ష్యంగా, హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా,జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడుహిందూ హృదయ సామ్రాట్ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కొత్తపేట గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు యువకులు పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు నాయకులకు పేరుపేరునా పాలాది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# పకడబ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

హైదరాబాద్,ఫిబ్రవరి19 అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.
పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ఫామ్‌హౌజ్ వీడారు.. కానీ ప్రజలను చేరుకోలేరు

హైదరాబాద్,ఫిబ్రవరి19: ఉప ఎన్నికలంటూ ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారు. ఐదు ఏండ్ల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదు. అందుకే కేసీఆర్ ఇలాంటి మెసేజ్ లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా కేవలం కార్యకర్తల్లో ధైర్యం నింపడానికేనని అన్నారు. ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నారు. కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కేసీఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది చెప్పారు. ఆయనకు చిత్తశుద్దే లేదు. చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారుని ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్
అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని బాంబు పేల్చారు. 'సిల్వర్ జూబ్లీ వేడుకలే ఇంపా÷-టò÷ంట్. ఈ సీఎం ఇంతలా ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. మనం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ పోయాం. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయి. మీరు సిద్ధంగా ఉండండి. మళ్లీ మనదే అధికారం.. మీరే ఎమ్మెల్యేలు అవుతారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను చామల తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు ఇక నమ్మేస్థితిలో లేరని అన్నారు.

# గుంటూరులో జిబిఎస్‌తో మరొకరు మృతి

గుంటూరు,ఫిబ్రవరి19 గులియన్ బారీ సింద్రోమ్ జీబీఎస్‌తో బాధపడుతూ గుంటూరు సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరొకరు బుధవారం మృతి చెందారు. జీబీఎస్ లక్షణాలతో ఈనెల 2న ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఇదే వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ వ్యాధి బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కలకలం రేగుతోంది. జీబీఎస్‌తో మరి కొందరు బాధితులు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు- కాంగ్రెస్ సీనియర్ నాయకులు విరమౌనిణి దేవేందర్ ముదిరాజ్




కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 19)
అటు రాజకీయపరంగా ఇటు ప్రజా సేవలో తనకు తానే సాటి అని నిరూపించుకొని సేవలందిస్తున్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తన కుటుంబం మొత్తం గత 20 సంవత్సరాల, నుండి అటు రాజకీయపరంగా ప్రజల కు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు ద్వారా సేవలందిస్తూ చిరస్థాయిగా ప్రజల్లో తనకంటూ ముద్ర వేసుకున్నారు. బుధవారం కొత్తూరు పురపాలక పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభిస్తున్న విద్యార్థులు ఫిల్టర్ మిషన్ చెడిపోవడంతో తాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. దీంతో ఎంఈఓ అంగూర్ నాయక్ వీరమోని దేవేందర్ ముదిరాజ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి. ఫిల్టర్ మర్మతుల కొరకై తన సొంత నిధులు ఎంఈఓ అంగురి నాయక్ సమక్షంలో స్కూల్ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా ప్రజలు మాపై నమ్మకంతో ప్రజాసేవ చేయడానికి అవకాశం ఇస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సేవ కు అంకితమైన మనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచినీటి కొరతపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఈఓ అంగూర్ నాయక్ తన దృష్టికి తేవడంతో వెంటనే తన సొంత నిధులతో మరమ్మతులు చేయించాలని నగదు అందించడం జరిగిందని తెలిపారు. తను కూడా ఇదే విద్యాలయంలో విద్యాభ్యసించనని అన్నారు. ఇలాంటి విద్యాలయంలో విద్యార్థులు విద్య బుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు బలప్రసాద్, రాజు , రవికుమార్, తదితరులు పాల్గొన్నారు..

## రామోజీ ఫిలిం సిటీలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని

# ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వకపోయినా ఊరుకోం. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.**

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 192007లో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల సర్టిఫికెట్ ఒకటి రద్దయిన ఊరుకోబోమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి యాదయ్య హెచ్చరించారు. సీపీఐ(ఎం) నాయకత్వంలో బుధవారం ఆర్డీవో సమక్షంలో రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంతో జరగాల్సిన చర్చలకు నాగన్ పల్లి, పోల్కంపల్లి రాయపోల్, ముకునూరు గ్రామాల నుంచి వందలాది మంది పేదలు తరలివచ్చారు. ఈ చర్చలు విఫలం కావడంతో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు లక్షలాది ఎకరాల భూములను ధారాధత్తం చేస్తోందన్నారు. ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో వేల ఎకరాల భూములను పేదల నుంచి గుంజు కుంటుందన్నారు. కానీ గత 17 సంవత్సరాలుగా ప్రభుత్వమే ఇచ్చిన ఇళ్ల స్థలాలలోకి పేదలు అడుగు పెట్టకుండా అడ్డుకుంటున్న రామోజీరావు యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వెంటనే చూపాలని డిమాండ్ చేశారు. కానీ అధికారుల తీరు రామోజీ యాజమాన్యానికి ఊడిగం చేసే విధంగా ఉందని మండిపడ్డారు. గత 17 సంవత్సరాల కాలంలో ఈ ఇండ్ల స్థలాలు లబ్ధిదారుల్లో ఎంతమంది చనిపోయారు? ఎన్ని కుటుంబాల యువకులు ఉద్యోగాలు సంపాదించారు? ఎంతమంది నిజంగా ఇల్లు లేని వారు ఉన్నారన్న వివరాలను సర్వే చేసి ఆ మేరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. ఇప్పటికే ఇండ్ల స్థలాలు సర్టిఫికెట్ ఇచ్చిన వారందరికీ స్థలాలు చూపాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏ ఒక్కరి ఇంటి





స్థలాన్ని రద్దు చేసిన ఊరుకోబొమనీ అధికారులను హెచ్చరించారు. గతంలో ఆర్డీవో, పోలీసుల సమక్షం రామోజీరావు యాజమాన్యం లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పంద పత్రాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తమ ఆక్రమణలో ఉన్న 20 ఎకరాల పేద ఇండ్ల స్థలాలకు బదులు, మరో ప్రాంతంలో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇస్తామని ఒప్పంద పత్రాలు రాసి ఇచ్చిన ఎందుకు ఆ హామీని నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఇండ్ల స్థలాలున్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్న తరుణంలో ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డపడుతున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలనే రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యానికి వత్తాసు పలికేందుకే చర్చలు వాయిదా వేస్తున్నారన్నారు. అధికార యంత్రాంగం ఇదే విధంగా చర్చలను వాయిదా వేస్తూ పోతే తమకు కేటాయించిన స్థలంలోనే లబ్ధిదారులతో గుడిసెలు వేయించి రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం నిర్మించుకున్న గోడలను బద్దలు కొడతామని హెచ్చరించారు. అంతేకాకుండా రామోజీరావు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను కూడా ఆక్రమిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, సామెల్ మాట్లాడుతూ.. రామోజీ కబంధ హస్తాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి సీపీఐ(ఎం) వెనకాడబోదని అన్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని విమర్శించారు. కావాలనే ఇబ్రహీంపట్నం ఆర్డీవో పేదలకు, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి మధ్య జరగాల్సిన చర్చలను వాయిదా వేస్తున్నారన్నారు. తమకు కేటాయి ంచిన స్థలంలోనే ఇండ్లను నిర్మించు కుంటా మని హెచ్చరించారు. పేదల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐఎం నేతలపై, పేదలపై ఎన్ని కేసులు విధించి.. నిర్బంధాలు ప్రయోగించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఈ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసే శక్తుల పై సైతం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, కే. జగన్, ఈ. నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్, పీ.అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టి. నర్సింహ్మా, మండల కమిటీ సభ్యులు ఏ వెంకటేష్, సిహెచ్ నర్సింహ్మా, ఏ నర్సింహ్మా, ఆనంద్, నాయకులు నీరుడు బిక్షపతి, అశోక్, యాదయ్య,కరుణాకర్ రెడ్డి, రఘు, ధనేశ్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- మండల కేంద్రంలో భారీ ర్యాలీ, శోభాయాత్ర.
- హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ దేశానికే ఆదర్శం.

చింతపల్లి, సూర్య న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 19: చింతపల్లి మండల కేంద్రం లోని శివాలయంలో హిందూ బంధువులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చింతపల్లి చౌరస్తా, గ్రామ పలు వీధులలో కాషాయ ధ్వజాలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బయలుదేరి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. "జై భవాని వీర శివాజీ" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద శివాజీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, ఆర్ ఎస్ ఎస్, భాజపా





నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మరాటసామాజిక వర్గంలో, భోంస్లే కుటుంబానికి చెందినవాడని, మొఘలు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన వ్యక్తిఅని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని మనఆచార వ్యవహారాలు, సాంప్రదాయ కట్టుబాట్లు కాపాడుకోవాలని పేర్కొన్నారు. సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆయన చేసిన పోరాటాలను ధర్మ యుద్ధాలను స్మరించుకున్నారు. ప్రపంచానికి చత్రపతి శివాజీ ఆదర్శంగా నిలిచారని,ఆయన జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో చినమోని రాములు, సముద్రాల నగేష్, బొలసాని సత్యనారాయణ, సోమరాజు ప్రదీప్, శివర్ల రమేష్, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాసరెడ్డి, చెట్లపల్లి హరిప్రసాద్, బొడ్డు మహేష్, వెన్నం శేఖర్, ఉప్పల యాదయ్య, కుక్కుడపు రామకృష్ణ, కుందేళ్ళ చెన్నయ్య, పసుపుల జగన్ యాదయ్య సెట్, ఆగీరు రవీందర్, కుందేళ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 20 ఫిబ్రవరి 2025

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

## కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

## వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్



వాషింగ్టన్,ఫిబ్రవరి19 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.


# పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

లాహోర్,ఫిబ్రవరి19: పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

అయోధ్య,ఫిబ్రవరి19మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అయితే ప్రస్తుతం మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

## ధీటుగా తిప్పికొట్టిన భారత్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగ మేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

# సికింద్రాబాద్ పాస్‌పార్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

## - పాస్‌పోర్టు రెన్యువల్ కోసం వెళ్లిన కేసీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి19 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్ట్‌పోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.

# వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..



వనపర్తి,ఫిబ్రవరి19 జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లులో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.


## నారసింహ ఆలయంలో మహాకుంభాభిషే

# సంప్రోక్షణ మహోత్సవాలు

వనపర్తి,ఫిబ్రవరి19 యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో బుధవారం (19వ తేదీ) నుంచి 23 వరకు మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు జరగనున్నాయి. 23న సుదర్శన లక్ష్మీనరసింహ దివ్య విమాన స్వర్ణ గోపురం మహాకుంభాభిషేక ప్రతిష్టా మహోత్సవం జరుగుతుంది. ఈ రోజు ఉదయం 7.45 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం పూజలతో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హోమం జరుగుతుంది. ఐదు రోజుల పాటు వానమామలై మఠం పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్వికులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. కాగా 23వ తేదీ వరకు ఆలయంలో భక్తులచే జరిపే సుదర్శన నరసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం పనులు యాదాద్రిలో పూర్తి కావొచ్చాయి. ఈ సంప్రోక్షణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 23న ఉదయం 11.54 గంటలకు సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. కాగా గోపురానికి బంగారం తాపడం అమర్చే పనులు పూర్తి అయ్యాయి. తాపడం అమర్చే పనులకు మొత్తం 60 కిలోలకు పైగా బంగారాన్ని వినియోగించారు.

# కమాండ్ కంట్రోల్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి

## సీరియస్‌గా తీసుకున్న పోలీసు అధికారులు



వనపర్తి,ఫిబ్రవరి19 కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోకి (సీసీసీ) గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్న సమయంలోనే మూడుసార్లు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. అయితే సీసీసీ సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించిన పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ అంటూ ప్రచారం చేసుకుంటూ సదరు వ్యక్తి సీసీసీ సెంటర్‌లో సంచరిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. ఆ ఫేక్ ఉద్యోగి జ్ఞాన సాయి ప్రసాద్‌గా విచారణలో బయటపడింది. జ్ఞాన సాయి ప్రసాద్ సీసీసీ సెంటర్ ఎదురుగా ఉన్న హోటల్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. వ్యాపార లావాదేవీల పేరుతో గోవర్ధన్ అనే వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. గోవర్ధన్ నుంచి జ్ఞాన స్థాయి ప్రసాద్ మూడు లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ముఖ్యమంత్రి ఉన్న సమయంలోనే గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వెళ్లడాన్ని పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.

## సంపాదకీయం

# సమర్థ నాయకత్వమే కాంగ్రెస్ సమస్య !

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్విందా కేజీవ్రాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా

చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడ్తుంది.

# శ్రీశైలంలో శివరాత్రి శోభ

## యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం- భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



శ్రీశైలం,ఫిబ్రవరి19): ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాస రావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా

భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ఎ÷–లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివ స్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ప వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డను ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షెడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమిక్ష సమావేశాలు నిర్వహించారు.శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకు న్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# యమునా నదికి మహర్దశ పట్టనుంది

## కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం స్థాయులు నానాటికీ పెరిగిపోయింది. చర్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శు ద్ధి పనులను ప్రారంభించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది.

ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ–నేషనల్ క్యాపిటల్ రీజయన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి.సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం 'సీవరేజి ట్రీట్మెంట్ ఎ÷–లాంట్లు' (÷ఖ)లు అవసరమ వుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు.

దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ఎ÷ –లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

# భారతజాతి ముద్దుబిడ్డ ...శివాజీ

పుణె,ఫిబ్రవరి19: భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ జయంతి నేడు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని భారత్?లో వేడుకగా జరుపుకుంటుంటారు. మరీ ముఖ్యంగా మహారాష్ట్రలో పండగలాగా జరుపుకుంటారు. మాస్టర్ స్ట్రాటజిస్ట్?గా పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్దాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని రూపొందిచాడు. 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషకం జరిగింది. అలాంటి గొప్ప వీరయోధుడి 395 వ జయంతి నేడు.ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ బొస్లే కులానికి చందినవారు.శివాజీ దేశ, కాల పరిస్థితులను అర్థం చేసుకుని దేశాన్ని కాపాడాడు. సమాజానికి సరియైన దిశా నిర్దేశర చేశాడు. ఆ కాలంలోనే శివాజీ 'హిందవీ స్వరాజ్' ని నిర్మించాడు. అప్పటి హిందూ రాజులకు భిన్నమైన రీతిలో సరికొత్తగా ఆలోచించాడు.శివాజీ ఎంతటి ధీరాగ్రేసరుడో అంతటి దయామూర్తి కూడా. హిందూ దేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేసినవాడు శివాజీ.

సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 20
ఫిబ్రవరి 2025





## గూగుల్ కొత్త క్యాంపస్ అనంత ప్రారంభం



ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ బుధవారం బెంగళూరులో తన కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది. అయితే ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతిపెద్ద కార్యాలయాలలో ఒకటి కావడం విశేషం. గూగుల్ కొత్త క్యాంపస్ అనంత ప్రారంభం.. ప్రపంచంలోనే..

టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలో తన అత్యంత ప్రతిష్టాత్మకమైన క్యాంపస్ 'అనంత'ని ప్రారంభించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా గూగుల్ అత్యంత పెద్ద కార్యాలయాలలో ఒకటి కావడం విశేషం. ఈ కొత్త కార్యాలయం బెంగళూరులో ప్రారంభమైన నేపథ్యంలో దేశంలో టెక్నాలజీ, స్టార్టప్, ఆవిష్కరణల రంగంలో గూగుల్ మరింత విస్తరించనుంది. గూగుల్ తన బ్లాగ్ పోస్ట్ ద్వారా ఈ క్యాంపస్ ప్రారంభంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఓ పోస్ట్ చేసింది. ఈరోజు గూగుల్ ప్రపంచంలో అత్యంత పెద్ద కార్యాలయాల్లో ఒకటైన 'అనంత' ప్రారంభించిందని, భారతదేశం పట్ల మా నిరంతర నిబద్ధతను మేము పంచుకుంటున్నామని సంస్థ వెల్లడించింది.

## భారత్‌లో టెస్లా ఎంట్రీ ఎప్పుడు?



భారత్‌లో టెస్లా కార్ల అమ్మకాలు ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, బెర్లిన్‌లోని టెస్లా కార్లతయారీ ప్లాంట్ నుంచి దిగుమతి చేసుకున్న కార్లను భారత్‌లో విక్రయిస్తారని చెబుతున్నారు. ఈ దిశగా ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, న్యూఢిల్లీలోని ఎయిరో సిటీలో షోరూమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. 25 వేల డాలర్లు (రూ.22 లక్షలు) లోబడిన ఈవీ కార్ల మోడళ్లను భారత్‌లో విక్రయించేందుకు టెస్లా నిర్ణయించుకుంది ఇక భారత్‌లో టెస్లా కార్ల తయారీపై ఇంకా స్పష్టత లేకపోయినప్పటికీ ఇక్కడి సంస్థల నుంచి టెస్లాకు కావాల్సిన విడి భాగాల సేకరించే యోచనలో సంస్థ ఉందని చెబుతున్నారు. వీటి విలువ ఈ ఏడాదిలోనే 1 బిలియన్ డాలర్లను దాటే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ విదేశీ ఉత్పత్తులపై 70 శాతం సుంకం విధిస్తోంది. అయితే, భారత్‌తో సరితూగే స్థాయిలో తామూ సుంకాలు విధిస్తామని అమెరికా స్పష్టం చేయడంతో భవిష్యత్తులో భారత ఇంపోర్టు డ్యూటీ మరింత తగ్గే అవకాశం ఉందని కూడా టెస్లా భావిస్తోందట. భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా టెస్లా దేశీయ మార్కెట్లోకి కాలుపెట్టలేకపోయింది. అయితే, ఇటీవల భారత్ 40 వేల డాలర్లకు పైబడిన విదేశీ కార్లపై 110 శాతం సుంకాన్ని 70 శాతానికి ఇటీవలే తగ్గించింది.

ఇదిలా ఉంటే, అమెరికాలో వాణిజ్యంపై చర్చించేందుకు వాణిజ్య శాఖ వివిధ మంత్రిత్వ శాఖలో సమావేశం కానుంది. ఈ సందర్భంగా ఆటోమొబైల్ రంగంపై సుంకాల గురించి కూడా చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక దిగుమతి చేసుకున్న కార్ల విక్రయాలతో పాటు భారత్‌లో కార్ల తయారీపై కూడా టెస్లా దృష్టి సారించిందట. ఇందు కోసం ప్లాంట్‌ల ఏర్పాటుకు మహారాష్ట్రలో పలు ప్రాంతాలను పరిశీలిస్తోందని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇక ఈ ఏడాది ద్వితీయార్థంలో భారత్‌లో పర్యటించనున్న డొనాల్డ్ ట్రంప్ వెంట ఎలాన్ మస్క్ వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయట. ఇప్పటికే టెస్లా భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించే దిశగా ఉద్యోగ నియామకాలకు తెరతీసింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో మొత్తం 13 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించింది.

## మార్చి 1, 2025 నుంచి ఫాస్టాగ్ నిలిపివేస్తున్నారా.. కారణమిదేనా..

ఫాస్టాగ్ వినియోగం వల్ల వచ్చిన పలు రకాల సమస్యల వల్ల మార్చి 1, 2025 నుంచి దీనిని నిలిపివేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మార్చి 1 నుంచి కొత్త విధానాన్ని ప్రవేశపెడతామని అంటున్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

దేశంలో ప్రస్తుతం ఫాస్టాగ్‌గురించి చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఫిబ్రవరి 17 నుంచి కొత్త రూల్స్ వచ్చినా కూడా, వినియోగదారులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం 2025 మార్చి 1 నుంచి %ఖీూాఘుస్త్ర% వ్యవస్థను నిలిపివేస్తూ, టోల్ పన్నుల వసూళ్ల కోసం కొత్త విధానం తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రజల ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఆటోమేటెడ్ టోల్ రీడింగ్ సిస్టమ్ ను ప్రవేశపెడుతుందని అంటున్నారు.

# నెట్ బౌలర్ తో రోహిత్ సరదా చిట్ చాట్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్ వెళ్లిన టీమిండియా ఆటగాళ్లు అక్కడ విపరీతంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. దాదాపుగా అందరు ప్లేయర్ల కఠోర శిక్షణ తీసుకుంటున్నారు. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, శుభమాన్ గిల్, హార్దిక్ పాండ్యా తదితరులు తమ బ్యాటింగ్ కు పదును పెడుతున్నారు. ఇక నెట్ సెషన్ లో స్థానిక బౌలర్ అహ్మద్ ను రోహిత్ ప్రశంసించాడు. లెఫ్టార్మ్ పేసరైన అహ్మద్ పదే పదే యార్కర్లు విసురుతూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశాడు. షాహిన్ షా అఫ్రిది, ట్రెంట్ బౌల్ట్ ను పోలి ఉండే అతని యాక్షన్ లో యార్కర్లను చూసి రోహిత్ ముచ్చట పడ్డాడు. ట్రైనింగ్ సెషన్ ముగిశాక అతనితో సరదాగా చిట్ చాట్ చేశాడు. ట్రైనింగ్ లోనే తమ కాళ్లు విరగ్గొడతావా..? అని చమత్కారంగా మాట్లాడాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో పోస్టు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి నెగ్గాలని భారత్ పట్టుదలగా ఉంది. 2002, 2013లో టోర్నీని నెగ్గిన టీమిండియా, 2017లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి ఎలాగైనా టోర్నీని నెగ్గాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇక రెగ్యులర్ వికెట్ కీపర్ గా బరిలోకి దిగుతున్న కేఎల్ రాహుల్ తన హిట్టింగ్ జోరును పెంచాడు. భారీ షాట్లను ఆడుతూ ప్రాక్టీస్ లో కనిపించాడు. హార్దిక్ కూడా పలురకాల షాట్లను ప్రాక్టీస్ చేశాడు. ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో రెండు ఫిఫ్టీలు, ఒక సెంచరీతో రాణించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు పొందిన గిల్.. పుల్ షాట్లు ఆడుతూ కనిపించాడు. రోహిత్ తన ట్రేడ్ మార్కు పుల్ షాట్లు ఆడగా, కోహ్లీ.. బంతిని మిడిల్ చేయడంపై దృష్టి సారించాడు. పాకిస్థాన్ లో బుధవారం నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ తో పాక్ ఢీకొంటుంది. ఈనెల 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. బారత్ ఆడే మ్యాచ్ లు హైబ్రీడ్ పద్ధతిలో జరుగుతాయి. ఈనెల 20 బంగ్లాదేశ్, 23న చిరకాల ప్రత్యర్థి, ఆతిథ్య పాక్ , మార్చి 2న న్యూజిలాండ్ తో తలపడనుంది. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లోనే జరుగుతాయి. గ్రూపు-ఎలో భారత్ బరిలోకి దిగుతోంది.




ఈ గ్రూపులో భారత్ తో పాటు పాక్, బంగ్లా, కివీస్ ఉన్నాయి. గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సెమీస్ కు చేరుతాయి.

## బోణీ కొట్టిన ముంబై..




గుజరాత్ జెయింట్స్ పై ఐదు వికెట్ల తో ఘన విజయండబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. మంగళవారం వడోదరలో జరిగిన లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ఐదు వికెట్ల తో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ (31 బంతుల్లో 32, 4 ఫోర్లు) బంతికో పరుగు చొప్పున సాధించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. హీలీ మథ్యూస్ మూడు వికెట్లతో రాణించింది. ఛేదనను 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లకు 122 పరుగులు చేసి ముంబై పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ ఫిఫ్టీ (39 బంతుల్లో 57, 11 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో ప్రియా మిశ్రా, కశ్వీ గౌతమ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. హీలీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టోర్నీలో గుజరాత్ కిది రెండో పరాజయం కావడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన గుజరాత్ కు శుభారంభం దక్కలేదు. 14 పరుగులకే ఓపెనర్లు బేత్ మూనీ, లారా వోల్వార్ట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో హర్లీన్ ఓపికగా ఆడింది. స్ట్రైక్ రొటేట్ చేస్తూనే, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదింది. ఆమెతోపాటు కశ్వీ గౌతమ్ (20) కాస్త వేగంగా ఆడటంతో గుజరాత్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. చివర్లో తనూజ కన్వర్, సయాలి సాత్ఘరే తలో 13 పరుగులు జోడించి జట్టుక గౌరవ ప్రదమైన స్కోరును అందించారు. బౌలర్లలో బ్రంట్ , అమెలియా కెర్ కు రెండేసి వికెట్లు, షబ్నిం ఇస్మాయిల్, అమన్జోత్ కౌర్ కు ఒక వికెట్ లభించింది. బంతికో పరుగు చేస్తే సులభంగా గెలిచి మ్యాచ్ లో ముంబైకి శు భారంభం దక్కలేదు. హీలీ (17), యస్తికా భాటియా (8) త్వరగానే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కూడా నాలుగు పరుగులే చేసి పెవిలియన్ కు చేరింది. దీంతో 55 పరుగలకు మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతూ కష్టాల్లో పడింది. ఈ దశలో బ్రంట్- అమెలియా (19) జంట ఆదుకుంది. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, స్ట్రైక్ రొటేట్ చకచకా చేశారు. అమెలియా బంతికో పరుగు చేసి, బ్రంట్ కు ఎక్కువగా స్ట్రైక్ ఇచ్చింది. గుజరాత్ బౌలర్లను ఆటాడుకున్న బ్రంట్ తన ఇన్నింగ్స్ లో ఏకంగా 11 ఫోర్లు బాదడం విశేషం. దీంతో 33 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. ఒక్క ఓవర్ తేడాతో ఆఖర్లో వీరిద్దరూ వెనుదిరిగినా, సజనా, కమలిని జట్టును విజయతీరాలకు చేర్చారు. టోర్నీలో ముంబైకిదే తొలి విజయం కావడం విశేషం. బౌలర్లలో తనూజ కన్వర్ కు ఒక వికెట్ దక్కింది. బుధవారం ఇదే వేదికపై ఢిల్లీ క్యాపిటల్స్ తో యూపీ వారియర్జ్ తలపడనుంది.


# పాక్ గడ్డపై ఎగిరిన భారత జెండా!

శత్రు దేశం పాకిస్థాన్ గడ్డపై ఎట్టకేలకు భారత మువ్వెన్నల పతాకం రెపరెపలాడింది. కరాచీ స్టేడియం వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఘనంగా ప్రారంభమైంది. ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ సందర్భంగా కరాచీ స్టేడియం పైకప్పుపై ఈ టోర్నీలో బరిలోకి దిగిన 8 దేశాల జెండాలను ఎగరవేసారు. అయితే రెండు రోజుల క్రితం జెండా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్ మైదానాల్లో భారత్ జెండాను పీసీబీ ఎగరవేయలేదు. మిగతా ఏడు జట్ల జెండాలను ఎగరవేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై భారత అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పీసీబీపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. పాకిస్థాన్ తన నీచ బుద్ధిని బయటపెట్టుకుందని మండిపడ్డారు. ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోవడంతోనే పీసీబీ జెండాను ఎగరవేయలేదని ఆ దేశ నెటిజన్లు, జర్నలిస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పీసీబీ కూడా స్పందించింది. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు భారత్ రావట్లేదు. కరాచీ, రావ ల్పిం డి, లాహోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు ఆడుతు న్న జట్ల జెండాలను మాత్రమే ఎగరవేశాం. భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బంగ్లా దేశ్ కూడా ఇంకా పాకిస్థాన్‌కు రాలేదు. ఆ జట్టు తమ తొలి మ్యాచ్‌ను భారత్‌తో ఆడనుంది. కాబట్టి భారత్, బంగ్లాదేశ్ జెండాలను ఇంకా ఎగరవేయలేదు. పాకిస్థాన్‌కు వచ్చిన మిగతా జట్ల జాతీయ పతకాలను మాత్రమే ఎగరవేసాం. ఈ జెండాల గురించి పీసీబీ అధికారికంగా స్పందించాల్సిన అవసరం లేదు.'అని ఆ బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. టోర్నీలో



భాగమయ్యే అన్ని దేశాల జెండాలను ఎగరవేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా భారత జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఇక తొలి మ్యాచ్ సందర్భంగా భారత జెండాను ఎగరవేసి ఈ వివాదానికి పీసీబీ ముగింపు పలికింది. ప్రస్తుతం కరాచీ స్టేడియం ఎగురుతున్న భారత జెండా వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపిస్తూ పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 20 ఫిబ్రవరి 2025



### ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

# కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం.

# రాజమౌళికి లవ్ ట్రాక్..

### అది నిజమేనా.. ఏఐ సృష్టా..?



టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ



చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోంది బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

# ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్




అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.



# మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

### చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?





రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యం తరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com